# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 12-05-2016**

సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాలు ఇవ్వాలని ఆర్టీసి చైర్మన్ సోమారపు సత్యనారాయణ, విప్ నల్లాల ఓదేలు, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, ఎమ్మెల్సీ పురాణం సతీష్ ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావుకు విన్నవించారు. సింగరేణిలో దాదాపు 2,800 మంది ఉద్యోగులు స్వచ్ఛంద పదవీ విరమణ చేశారని, వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. క్యాంపు కార్యాలయంలో వారు ఈ మేరకు ముఖ్యమంత్రికి వినతిపత్రం సమర్పించారు. కొద్ది రోజుల్లోనే సింగరేణి అధికారులతో సమావేశమై ఈ విషయంపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని సిఎం చెప్పారు.

**సిపిఆర్ఓ టు సిఎం**